**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,** **విజయవాడ,**

గౌరవ ముఖ్యమంత్రి, **తేది : 02 డిశంబరు, 2022.**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,

అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.జయరాం,** ఆఫీసు కార్యదర్శి

**విషయం :** **అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం – చందనాడ గ్రామంలో వైజాగ్ – చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌కు సేకరిస్తున్న డి.ఫారం భూములకు పరిహారం చెల్లించాలని...**
**– గునుపూడి, బంగారమ్మ పేట, కోట ఉరట్ల గ్రామాలకు చెందిన ఎస్సీ, బిసిల సాగులో ఉన్న భూములు ఆన్‌లైన్ నమోదులో లోపాలు సరిచేసి, రీసర్వే చేయించి, ప్రభుత్వ పథకాలు అందేలా చేయాలని కోరుతూ...**

**ఆర్యా!**

(1) అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం చందనాడ గ్రామానికి చెందిన 26 నిరుపేద దళిత కుటుంబాలకు 1975 సం॥లో ప్రభుత్వం వారు ల్యాండ్ సీలింగ్ ద్వారా 43.23 ఎకరాల డి ఫారం భూమిని ఇచ్చియున్నారు. (సర్వే నంబర్లు 135/3 నుండి 138/10, 120/1 నుండి 120/3, 65/2 నుండి 65/3). ఆ భూముల్లో వ్యవసాయం, గుల్లబట్టీలు ఏర్పాటు చేసుకుని సున్నం, ముగ్గు తయారీ తదితరాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. కాగా ప్రభుత్వం వైజాగ్ – చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు సేకరించే భూములలో ఈ భూములు కూడా ఉన్నాయి. వీరికి ఈ భూమి తప్ప మరొక జీవనాధారం లేదు. పరిహారం కోసం ఆందోళన చేస్తున్నారు. కనుక 2013 భూసేకరణ చట్ట ప్రకారం పరిహారం ఇవ్వాలని కోరుతున్నాను.

(2) నక్కపల్లి మండలం గునుపూడి, బంగారమ్మ పేట గ్రామాలలో సర్వే నంబర్లు 203, 204, 205, 206, 207లలో గల సుమారు 40 ఎకరాలు, కోట ఉరట్ల మండలం రాట్నాలపాలెం గ్రామం సర్వే నెంబరు 316లో 70 ఎకరాలు ఆ గ్రామాలకే చెందిన దళిత, బిసి నిరుపేదలకు 1975 సంవత్సరంలోనే ప్రభుత్వం మంజూరు చేసింది. ఇదంతా లోతట్టు భూమి కావడంతో గట్లు మొత్తం పోయాయి. అలాగే ఆ భూముల హక్కుదార్లుగా అడంగళ్‌లో ఈ భూములతో ఏ సంబంధం లేనివారిపేర్లతో ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. దీని కారణంగా ప్రభుత్వం నుండి రైతులకు అందవలసిన ఏ పథకమూ వీరికి అందడం లేదు. మీరు జోక్యం చేసుకొని ఈ భూములను సర్వే చేయించి సర్వేనంబర్ల వారీగా రైతులకు అప్పజెప్పాలని కోరుతున్నాను. అడంగళ్‌లో వాస్తవ సాగుదార్ల పేర్లు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

(3) నక్కపల్లి మండలం గునుపూడి గ్రామంలోనే లక్ష్మీదేవి కొండపై సర్వే నెంబరు 24/10లో సుమారు 125 కుటుంబాలు రెవెన్యూ భూములను బాగు చేసుకుని జీడి తోటలు సాగుతో సుమారు 75 సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్నారు. వీరికి ఈ భూములు తప్ప మరొక జీవనాధారం లేదు. ఇప్పుడు వీటిని ఫారెస్టు భూములంటూ వేధింపులకు గురిచేస్తున్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని వేధింపులు ఆపాలి. ఆ కుటుంబాలకు పట్టాలు ఇప్పించాలి.

పై భూములలో సాగు చేసుకుంటున్న వారంతా దళిత, వెనుకబడిన తరగతులకు చెందిన నిరుపేదలు. కనుక మీరు వారి సమస్యలను పరిశీలించి పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(వి.శ్రీనివాసరావు)**

రాష్ట్ర కార్యదర్శి